ప్రజాశక్తి
మంగళవారం 25 జూన్ 2024
8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

ఓవర్ లోడ్..!

- గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు
- ఆరు నియోజకవర్గాల్లో ప్రతిరోజు రెండు గంటలు
- నున్న-గుడివాడ లైన్లలో వినియోగం 650 కిలోవాట్లు
- యలమర్రులో 400 కెవి సబ్‌స్టేషన్ పూర్తయ్యే వరకు సమస్య

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి సమస్యలు ఎదురవుతున్నాయి. వినియోగ సామర్థ్యానికి తగిన విధంగా సరఫరా ఉండటం లేదు. దీంతో కృష్ణాజిల్లాలోని ఐదు, ఏలూరుని ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ విద్యుత్ కోతలు తప్పడం లేదు. సగటున రోజుకు రెండు గంటలు విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పల్లె జనం నిత్యం విద్యుత్ కష్టాలను ఎదుర్కొంటున్నారు. పామర్రు నియోజకవర్గం యలమర్రు వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితేనే ఆరు నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తప్పుతాయని (మిగతా 2లో)



కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో యు/సి 144 (2) సిఆర్‌పిసి కింద నిసేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు విజయవాడ నగర పోలీసు కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ పిహెచ్‌డి రామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 24వ తేదీ నుండి ఆగస్టు 12వ తేదీ వరకు 50 రోజుల పాటు యు/ఎస్ 144 (2) సిఆర్‌పిసి క్రింద నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నార. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్న సమయంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, భవానీపురం, వన్ టౌన్, టూటౌన్, ఎన్.ఎన్.పురం, ఎ.ఎస్.నగర్, నున్న, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కష్ణలంక, మాచవరం, గుణదల, పటమట పోలీస్‌స్టేషన్ల పరిధిలో నలుగురు అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాల్లో గుమికూడరాదని, కర్రలు, రాళ్లు ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదని తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


చేనేతకు పూర్వ వైభవం తీసుకొస్తాం


- మంత్రి సవిత



ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొస్తామని, నేత కార్మికులను అభివృద్ధి బాటలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బిసి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమవారం ఆమె గవర్నర్‌పేటలోని ఆప్కో మెగా షోరూమ్‌ను తనిఖీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కొన్నేళ్లుగా చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని, చేనేత ఉత్పత్తులను సరైన ధరకు అమ్ముకోలేక కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్న పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్రంలో 84, ఇతర రాష్ట్రాల్లో 16 షోరూమ్‌లు ఉన్నాయని, టర్నోవర్‌ను పెంపునకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.పవన్‌మూర్తి, జనరల్ మేనేజర్ ఎస్.అనూజారాణి, మేనేజర్ వై.గోపాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.







రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రిగా రాష్ట్ర సచివాలయంలోని మూడో బ్లాక్ మొదటి అంతస్తులోని ఛాంబర్‌లో కొల్లు రవీంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ఎంపి వల్లభనేని బాలశౌరి మూడోసారి, విజయవాడ టిడిపి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. సోమవారం ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాల్లో వారు పార్లమెంట్ సభ్యులుగా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

నీరు కలుషితం కాకుండా చూడండి

- అధికారులను ఆదేశించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి-విజయవాడ: కలుషిత నీరు తాగలేకపోతున్నామని, ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని రెల్లీస్ కాలనీ వాసులు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణను కోరారు. విజయవాడ పంటకాలువ రోడ్డులోని రెల్లీస్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో మంత్రి నారాయణ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మంచినీరు, డ్రైనేజీ, ఇళ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించడానికి (మిగతా 2లో)



నీటి శాంపిల్స్ వివరాలను మంత్రికి వివరిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్

మరో 14 మందికి అతిసార

ప్రజాశక్తి-వత్సవాయి, జగ్గయ్యపేట



వైద్య సేవలపై ఆరా తీస్తున్న డిఎంహెచ్ఒ సుహాసిని

జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార బాధితులు పెరుగుతూనే ఉన్నారు. రోజూ పదుల సంఖ్యలో అతిసార బారిన పడి చికిత్స కోసం వైద్యశాలలకు వస్తున్నారు. సోమవారం మరో 14 మంది అతిసార బారిన పడి చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇప్పటికే 67 మంది అతిసార బారిన పడ్డారు. వీరిలో 33 మంది ఆరోగ్యం కుదుటపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. 24 మంది జగ్గయ్యపేట ఆసుపత్రిలో, పది మంది విజయవాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. తాజాగా సోమవారం జగ్గయ్యపేట మండలం బోదవాడ గ్రామానికి చెందిన భూక్య మంగా, పొట్టపొంగు కళ్యాణి, పొట్టపొంగు కార్తీక్, జొన్నలగడ్డ ఎస్తేరు ముత్యాల, చెరువు బజార్‌కు చెందిన భూక్య ప్రణయ్, సీతారాంపురంకు చెందిన వంగూరి విజయలక్ష్మి, రావిరాలకు చెందిన యాంపొంగు బుజ్జి రావిరాల, వత్సవాయి మండలం పెదమోదుగుపల్లి గ్రామానికి చెందిన దాసరి నరసింహారావు, ఎడ్ల రమణ అతిసార బారిన పడి జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామానికి చెందిన రామావత్తు పార్వతి, సఫావత్తు సంధ్య, భీమవరం గ్రామానికి చెందిన భీమాల సునీత, వేముల గ్రామానికి చెందిన సెల్ల తిరుపతమ్మ, మంగొల్లు గ్రామానికి చెందిన గాజుల సిదు మక్కపేటలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్స పొంది సాయంత్రానికి డిశ్చార్జ్ అయ్యారు. రోజురోజుకూ అతిసార పెరుగుతుండటం పట్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను డిఎంహెచ్ఒ సుహాసిని పర్యవేక్షిస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక





ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైంది. కృష్ణాజిల్లాకు సంబంధించి మచిలీపట్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి విజయవాడలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.సంపత్‌కుమార్ అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులను వారు ఆదేశించారు.

... వార్తలు లోపలి పేజీల్లో

కూలింగ్ కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 2 గేట్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్టు, విటిపిఎస్ స్టేజ్ టు ఎఇ ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సిఐ ముత్యాల సత్యనారాయణ తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఎత్తు సుమారు 5'8"అడుగులు వయస్సు 25 నుంచి 30 ఏళ్ళు ఉండవచ్చని తెలిపారు. దుస్తులు లైట్ గ్రీన్ కలర్ టీ షర్ట్ పై నవయుగ అని ఇంగ్లీష్ అక్షరాలున్నాయని, నలుపు రంగు జీన్స్ ప్యాంటు, చేతికి సిల్వర్ ఉంగరం, స్ఫటిక జపదండ ఉన్నాయన్నారు. టెస్టర్, టేప్ ఉన్నాయని తెలిపారు. గుర్తించిన వారు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

ఓవర్ లోడ్..!

ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. గుడివాడలోని సబ్ స్టేషన్ నుంచి కృష్ణాలోని గుడివాడ, పామర్రు, పెడన, అవనిగడ్డ, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఏలూరు జిల్లాలోని కైకలూరుకు 450 మెగా వాట్ల విద్యుత్ సరఫరా అవుతుంది. కాలువలకు నీరు వదలకపోవడంతో బోరు మోటర్లు అందుబాటులో ఉన్న వారు మాత్రమే ఖరీఫ్ వరి నారుమళ్లు పోస్తున్నారు. వర్షాలు తక్కువగా కురవడంతో వ్యవసాయ మోటర్ల వినియోగం పెరిగింది. ఉక్కపోత వాతావరణం ఉండటంతో నందివాడ, గుడివాడ రూరల్, మచిలీపట్నం, కృత్తివెన్ను, కోడూరు, నాగాయలంక ప్రాంతాల్లో ఆక్వా కల్చర్‌కు ఆక్సిజన్ అందించడానికి ఎరియేటర్లు నిరంతరాయంగా తిప్పుతున్నారు. ఈ క్రమంలోనే రోజువారీ డిమాండ్ 650 మెగావాట్లకు పెరిగింది. సరఫరాకు వినియోగానికి మధ్య 200 మెగా వాట్ల అంతరం ఏర్పడింది. దీంతో రాత్రి వేళల్లో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు విధిస్తున్నారు.

ఓవర్ లోడ్‌తో ఫీడర్లలో సమస్యలు

సామర్థ్యం చాలకపోవడంతో విద్యుత్ సబ్ స్టేషన్‌లపై అధిక లోడు పడుతోంది. దీనికి తోడు పిడుగులు పడిన సందర్భాల్లో ఫీడర్ల వద్ద సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది. ఆదివారం రాత్రి మంతెన వద్ద ఫీడర్ ట్రిప్ అవ్వడంతో ఈ ఆరు నియోజకవర్గాల్లో చాలా గ్రామాల్లో ప్రజలు గంటల కొద్దీ చీకట్లలోనే మగ్గాల్సి వచ్చింది.

సబ్ స్టేషన్ పూర్తయితేనే !

విద్యుత్ వినియోగం పెరిగిపోవడంతో గుడివాడ వద్ద ఉన్న 440 మెగావాట్ల సబ్ స్టేషన్ సామర్థ్యం సరిపోవడం లేదు. ఈ క్రమంలోనే పెదపారుపూడి వద్ద మరో 400 మెగా వాట్ల సామర్థ్యంతో నూతనంగా మరో సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితేనే పూర్తిస్థాయి సామర్థ్యంతో వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుపడుతుందని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు.

మంత్రి సమీక్షించినా మెరుగవ్వని పరిస్థితి

మంత్రి కొల్లు రవీంద్ర ఇటీవల కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో శాఖ పరమైన సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలను నివారించాలని, సమస్య పరిష్కరించి విద్యుత్ ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. మంత్రి సూచించినా సమస్య పరిష్కారం అవ్వలేదు. నూతన సబ్ స్టేషన్ పూర్తయితేనే విద్యుత్ కోతలు లేకుండా ఇవ్వగలమని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు.

నీరు కలుషితం కాకుండా చూడండి

అధికారులు కృషి చేయాలని కోరారు. ఎటువంటి సమస్యనైనా నూతన ప్రభుత్వంలో పెండింగ్‌లో పెట్టడానికి వీల్లేదని, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, వారి సూచనల మేరకు వెంటనే పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని అన్నారు. మంచినీరు కలుషితం కాకుండా ఉండేందుకు డ్రైనేజి వ్యవస్థ, మంచినీటి పైపుల వ్యవస్థను తక్షణమే బాగు చేయించడానికి నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో అతిసార వచ్చే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంలో ఓపెన్ డ్రెయిన్ల వద్ద నీరు పొంగి మంచినీటి పైపుల్లో కలిసే ప్రమాదం ఉందన్నారు. డ్రైన్లలో ఎక్కడా మురుగునీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు వంద శాతం పూర్తయితే ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని వెంకటప్రసాద్, పొట్లూరి శివసాయి ప్రసాద్, చెన్నుపాటి కాంతిశ్రీ, దేవినేని అపర్ణ, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ సంపత్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డిఆర్‌ఒ వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డిఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి సంపత్‌కుమార్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులను అలసత్వం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కారం చూపాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక తొలి కార్యక్రమంలో మొత్తం 69 అర్జీలు అందినట్లు చెప్పారు.



51 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి స్వీకరిస్తున్న పిర్యాదుల పరిష్కారానికి ఆయా పోలీస్టేషన్ల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశించారు. సోమవారం పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లాలోని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి 51 అర్జీలు వచ్చాయి. పోలీసు కమిషనర్ భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కె.శ్రీనివాసరావు, అధిరాజ్ సింగ్ రాణా, క్రైమ్ ఎసిపి స్రవంతిరాయ్ పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి నేటికీ అందని జీతాలు

ప్రజాశక్తి-విజయవాడ

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు 45 రోజులు గడుస్తున్నా నేటికీ వేతనం అందలేదు. డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం, సరైన సమాధానం కూడా ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో విధులు నిర్వర్తించిన మునిసిపల్ ఉపాధ్యాయులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ గత నెల 4, 5, 6 తేదీల్లో పిబి సిద్ధార్థ కళాశాలలో నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఆయా మునిసిపల్ స్కూల్స్‌కు చెందిన 21 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించారు. సాధారణంగా ఏ రోజుకారోజు పోలింగ్ విధులు ముగిసిన వెంటనే డ్యూటీ సర్టిఫికెట్‌తో పాటు ముందస్తుగా అనుకున్నట్లు ఒక్కొక్క ఉపాధ్యాయుడికి రోజుకు రూ.500 చొప్పున వేతనం ఇవ్వాలి. ఇదే విధంగా విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు సంబంధించి విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు వెంటనే డ్యూటీ సర్టిఫికెట్స్‌తో పాటు వేతనం ఇచ్చేశారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి మాత్రం 21 మంది ఉపాధ్యాయులకు 45 రోజులు గడుస్తున్నా వేతనం ఇవ్వలేదు. అప్పటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయులు వారి పనులను మానుకొని తమకు రావాల్సిన డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఏ ఒక్క అధికారి స్పందించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎఆర్‌ఒను అడిగితే నగరపాలక సంస్థ మేనేజర్‌ను కలవాలని, మేనేజర్‌ను కలిస్తే ఎఆర్‌ఒను కలవాలని ఇలా ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ తమకు ఏమి సంబంధం లేదనే రీతిలో అధికారులు వ్యవహరిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలింగ్ విధులు నిర్వహించిన సదరు ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన వేతనం సత్వరమే మంజూరు చేయాలని కోరుతున్నారు.



సత్వరమే ఫిర్యాదులు పరిష్కరించాలి

కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ

నగర ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీల పరిష్కారానికి ఆయా విభాగాల ఉన్నతాధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండర్ కంట్రోల్ రూమ్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమం సోమవారం జరిగింది. వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కమిషనర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని మూడు నియోజకవర్గాల నుంచి ప్రజలు, కాంట్రాక్టర్లు, వివిధ విభాగాల ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, కమిషనర్‌కు అర్జీలను అందజేసి, వాటిని పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ మాట్లాడుతూ సమస్యలను త్వరగా పరిష్కరించుకునేందుకు ప్రజలకు ఇదొక మంచి అవకాశం అని అన్నారు. ప్రతి సోమవారం ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల్లో తమ ఫిర్యాదులను తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. ఎనిమిది పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కేవీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 1-ఏ ఎస్ ఎన్ ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ అమత్ లతా, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి సోమశేఖర్ రెడ్డి, డెబిట్ డైరెక్టర్ ఆఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
మంగళవారం 25 జూన్ 2024



వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఖరీఫ్ పంటలకు సాగునీరందించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన దృష్ట్యా సాగునీరు విడుదల చేయాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం 'మీ కోసం' కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖర్ ను కలసి వినతి అందజేశారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంబం అయిందని ఇప్పటికే నారు మళు ్ళ ఎద రూపంలో రైతులు కౌలు రైతులు విత్తనాలు జల్లారని, వర్షాలు సరిగ పడకపోవడం వలన రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాబట్టి పట్టిసీమ ద్వారా కాలువలకు నీటిని విడుదల చేసి రైతుల కు అందించాలని కోరారు. అలాగే గతంలో వచ్చిన మీచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని, కాబట్టి మిగిలిన రైతులకు కూడా నష్టపరిహారం అందించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాల నుండి మురుగు కాలవల్లో పూడికలు తీయకపోవడం వలన ప్రతి సంవత్సరము భారీ వర్షాలు కురిసినప్పుడు మురుగు కాలువలు స్తంభించుకోవడం జరుగుతుందని మురికి కాలవలలో పూడికలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్య వర్గ సభ్యులు మలి శెట్టి శివరాం ప్రసాద్, ఈడే.రామారావు, వి. శివశంఖరావులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మీ కోసం కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ 6,000 నుండి 9,000 రూపాయిలు వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై ఎన్నో సార్లు విద్యా శాఖఅధికారులకు ఎస్.ఎఫ్.ఐ తలుపున అర్జీలు ఇచ్చామని, కానీ అధికారులు మాత్రం సరిగా స్పందించడం లేదన్నారు. కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ఆదివారం, సెలవు దినాల్లో కూడా పాఠశాలలు నిర్వహిస్తున్నారని, వాటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో విద్యాశాఖాధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యహరిస్తున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వి.కీర్తి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సమీర్‌లు ఉన్నారు.



నగదు ప్రోత్సాహకం అందిస్తున్న బుద్ధప్రసాద్

నగదు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ బీమ్‌జి అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 584 మార్కులు సాధించిన ఉల్లిపాలెం కు చెందిన విద్యార్థి ఆ రి గ అఖిల్ కు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా రూ 10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే స్వగహం వద్ద జరిగిన కార్యక్రమంలో అఖిల్ కు ఈ నగదును అందించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ బీమ్జి అసోసియేషన్ ద్వారా 2019 నుంచి నిర్వాహకులు బిపిన్ చంద్రపాల్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహి ంచేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పోలా బచ్చన గోపాలం, మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, జనసేన పార్టీ ఉమ్మడి కష్ణాజిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నాంచారయ్య నాయుడు పాల్గొన్నారు.

చదువు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ వసతి గహాలలో ఉంటూ విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థుల్లో సమయపాలన,క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం అలవడుతుందని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లిలోని బాలికల సాంఘిక సంక్షేమ వసతి గహాన్ని సోమవారం సందర్శించిన సురేష్ బాబు విద్యార్థులకు అందుతున్న వసతులు తెలుసుకొని, చదువు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలబాలికలు పాఠశాల సమయం ముగిసిన తర్వాత ఇళ్లకు వెళ్లి ఫోన్లు, టీవీ లతో గంటల కొద్దీ సమయాన్ని వధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశార. తల్లిదండ్రులలో అక్షరాస్యత లేకపోవడంతో పాటు పిల్లలను అతి గారాబం చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గహాలలో విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణతో కూడిన విద్య, క్రమం తప్పని పోషకాహారం లభిస్తుందన్నారు. చల్లపల్లి కి చెందిన ప్రముఖ పండ్ల వ్యాపారి కొండూరి శ్రీనివాసరావు విద్యార్థులకు పండ్లను అందజేశారు.ఈకార్యక్రమంలో వసతి గహ అధికారి లక్ష్మి, కోటేశ్వరరావు వసతి గహ సిబ్బంది పాల్గొన్నారు.



వసతి గృహంలో బాలికలకు పండ్లు అందజేస్తున్న దృశ్యం

హోంమంత్రి అనితకు అభినందనలు

ప్రజాశక్తి- గన్నవరం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు నేతత్వంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, కష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకష్ణ, కష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకష్ణ తదితరులు సోమవారం రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితను ఆమె కార్యాలయంలో కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆళ్ల మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ను సమర్థవంతంగా నిర్వహి ంచి,175 నియోజకవర్గాలలో ప్రజలు శాంతియుతంగా సహద్భావ వాతావరణంలో నివసించడానికి బాటలు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం : డిఎస్‌పి

ప్రజాశక్తి-చల్లపల్లి : మాదకద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవనిగడ్డ డిఎస్పి డి. మురళీకష్ణ సూచించారు. సోమవారం స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విద్యార్థులకు మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహనన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ డిఎస్‌పి డి. మురళీకష్ణ మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాల ఆకర్షణకులోనై చెడు వ్యసనాలకు బానిసలై బంగారు లాంటి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మిమ్మల్ని చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మీ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారో ఆలోచించాలని విద్యార్థులను హెచ్చరించారు. మీరు మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మీ కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులు ఆలోచించాలని విద్యార్థులకు సూచించారు. మోపిదేవి ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు యువత ట్రాఫిక్ రూల్స్ పై కూడా అవగాహన పెంచుకోవాలని, లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనం నడపకూడదని, అతివేగంగా వాహనాలు నడపకూడదని వివరించారు. ప్రిన్సిపాల్ శివరామ ప్రసాద్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : జీవితాన్ని సర్వనాశనం చేసే మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని గన్నవరం సీఐ కె.ఎన్ వి .ప్రసాద్ చెప్పారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో సోమవారం గన్నవరం పోలీస్ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు జరిగింది. ఎస్సై శివప్రసాద్ అధ్యక్షత వహించారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని చెప్పారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు. గన్నవరం ఎస్సై శివప్రసాద్ గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు విద్యార్థులు గమనిస్తే రహస్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, అధ్యాపకులు పడమట రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** సోమవారం బాల సాయి డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని, యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఇనగుదురు సి.ఐ. విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, మక్బూల్ , పోలీస్ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



చల్లపల్లిలో మాట్లాడుతున్న డిఎస్‌పి



గన్నవరంలో మాట్లాడుతున్న సిఐ కెఎన్‌వి ప్రసాద్

ఇసుక చోరీ

ప్రజాశక్తి-పెడన : గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేదవాడి సొంత ఇంటి కల జగనన్న కాలనీల కేటాయించిన ఇసుకకు దొంగలు పడ్డారు. స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిల్వ ఉంచిన ఇంటికి ఉపయోగించే ఇసుక సోమవారం రాత్రి దొంగలు తరలించారు. దాదాపు 80 టన్నులకు పైగా నిల్వ ఉన్న ఈ ఇసుక పట్నానికి చెందిన నాయకులు జెసిబిలు ట్రాక్టర్ల సహాయంతో తరలించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఇదే ఆవరణంలో మార్కెటింగ్ సంస్థ, అగ్రికల్చర్, వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు బజార్ అలాగే పశుసంవర్ధక శాఖ కార్యాలయం తో పాటు పలు కార్యాలయాలు ఇదే ప్రాంగణంలో ఉన్నాయి. అయితే ఆయా కార్యాలయాల్లో అందరికీ తెలిసిన నాయకులు అధికారుల కన్సర్లలోనే ఈ చోరీ జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై హౌసింగ్ అధికారులు వివరణ కోరడానికి ప్రయత్నించగా ఫోను అందుబాటులో లేరు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-చల్లపల్లి స్థానిక మండలం యార్లగడ్డ పంచాయతీ కార్యదర్శిపై మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నేతలు తహసీల్దారు బి. సుమతికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు పరిశే కిరణ్ కుమార్ మాట్లాడుతూ యార్లగడ్డ గ్రామ రెవెన్యూ అధికారి పామర్తి కోటేశ్వరరావును పంచాయతీ కార్యదర్శి కొండవీటి చంద్ర హరీష్ అకారణంగా దూషిస్తున్నట్లు తెలిపారు. తాను డీడీఓ అని, తాను తలచుకుంటే ఏమైనా చేయగలనని బెదిరిస్తున్నట్లు తెలిపారు. జీతం అడిగితే దౌర్జన్యం చేయబోయినట్లు తెలిపారు. గతంలోను ఇలాగే జీతం ఆపేస్తే అప్పటి తహసీల్దార్, ఎంపీడీఓ మందలించటంతో జీతం ఇచ్చినట్లు తెలిపారు. యార్లగడ్డ వీఆర్ఓ జీతం సక్రమంగా వచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆమెలేశ్వరరావు, కే.కిరణ్, జయరాం, యార్లగడ్డ వీఆర్ఓ పామర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధప్రసాద్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. తొలుత జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు.. బుద్ధ ప్రసాద్‌కు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

క్రీడా మైదానం అభివృద్ధికి దాతల చేయూత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అభివద్ధికి వాకర్లు ఆర్థికంగా చేయూత అందిస్తున్నారు. టియస్ఆర్‌కే ప్రసాద్ 25వేలు, తిరివీధి వెంకయ్య 10 వేల రూపాయలు విరాళం గా అందజేశారు. అలాగే షేక్ సైపుద్దీన్ 10వేలు, వెలివెంటి శివాజి 10వేలు, సగ్గుర్తి శ్రీనివాసరావు 5వేలు, జున్ను నారాయణరావు 5వేలు, ముక్కామల సుబ్బారావు 5వేలు, పి.యస్.యస్. యన్. శ్రీనివాస్ 5వేలు, వీరంకి శ్రీనివాసరావు 5 వేలు, బి బ్రహ్మ రెడ్డి 5వేలు, లక్ష్మీ నారాయణ 5వేలు, వాలీబాల్ క్రీడాకారులు 5 వేలు,ధనలక్ష్మీ ల్యాబ్ ప్రసాద్ 5 వేలరూపాయలు విరాళంగా అందజేశారు. ఎలీషా డిపార్ట్మెంట్ అఫ్ మెకానికల్ హెడ్ పాలిటెక్నిక్ 5 వేలు విరాళం గా అందజేశారు. దాతలు అందరికీ వాకర్స్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ ధన్యవాదాలు చెప్పారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలి

విఎంసి కమిషనర్‌కు జనసేన ఫిర్యాదు



ప్రజాశక్తి - భవానీపురం : అక్రమంగా పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్ లేబర్ కాలనీలో వైసిపి ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం నిర్మాణం చేయడంపై తగు చర్యలు చేపట్టాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్‌కు జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాధిత శంకర్ కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం విజయవాడ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో కమిషనర్ స్వప్నిల్‌కు జనసేన నేతలు ఫిర్యాదు చేసి, వినతిపత్రం అందజేశారు. పశ్చిమ నియోజకవర్గంలో లేబర్ కాలనీలో అక్రమంగా ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం వైసిపి నిర్మించిందని ఈ అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు చేపట్టాలని జనసేన నేతలు కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్ వెంటనే సంబంధిత అక్రమ నిర్మాణంపై చర్యలు ఉంటాయని తెలిపారు. విజయవాడ నగరంలో అక్రమంగా వైసిపి విగ్రహాలు ఏర్పాటు చేశారని, దీనివల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని వీటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి శనివారపు శివ, ఉపాధ్యక్షులు కాపు వెంకట్ వడ్డీ, తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న ముఖేష్ కుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్ కుమార్ మీనా దంపతులు, రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి హరి జవహర్ లాల్ కుటుంబ సభ్యులు సోమవారం అమ్మవారి దర్శనార్థం విచ్చేశారు. వీరికి ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి గోగినేని లీలా కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి వారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారం నాలుగోవ రోజున ఉదయం స్వామివారికి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా లా అండ్ ఆర్డర్ డి.సి.పి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి హరికృష్ణకు ఆలయ మర్యాదలతో దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానం పలికి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. సాయంత్రం స్వామివారిని గరుడవాహనంపై నగరోత్సవం జరుపబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



డిసిపిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

14న దుర్గమ్మకు బోనాలు సమర్పణ



ఇఓ రామారావుకు వినతిపత్రం అందిస్తున్న భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంజయ్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు జూలై 14వ తేదీన భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాలు సమర్పించనున్నట్లు భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య మరియు కమిటీ సభ్యులు కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావును సోమవారం కలిసి విన్నవించారు. అదే సమయంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలను సమర్పించదలచామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతూ, పాడి పంటలతో రాష్ట్ర ప్రజలు సశ్యస్యామలంగా ఉండాలని కోరుతూ గత 15 ఏళ్ళుగా హైదరాబాద్ పాత బస్తీ నుండి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆనవాయితీగా సామూహిక బోనాలు సమర్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావుకి సదరు కార్యక్రమాల వివరాలను గాజుల అంజయ్య వివరించారు. జూలై 14న ఉదయం విజయవాడలోని బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి నుండి వివిధ రకాల కళాకారులతో సుమారు వెయ్యి మందికి పైగా బృందంతో దేవస్థానం చేరుతామని ఇఒకు తెలిపారు. 26న పాతబస్తీలోని పట్టువస్త్రాలు సమర్పించవలసిందిగా కార్యనిర్వహణాధికారి వారిని బోనాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయాల కమిటీ వారు కనకదుర్గ అమ్మవారికి బంగారు బోనం సమర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

సిపిఎం బృందం పాఠశాల పరిశీలన



పరిశీలిస్తున్న బృందం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ మండల పరిషత్ పాఠశాలను సోమవారం సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామంలో కొన్ని బజార్లకు మంచినీటి సరఫరా చేసే నీటి ట్యాంక్ శుభ్రంగా లేదని తెలుసుకొని అక్కడే ఉన్న పాఠశాల ట్యాంకును పరిశీలించారు. అయితే పాఠశాల ట్యాంకు వారం రోజులు క్రితమే శుభ్రం చేశారని అధ్యాపకులు తెలిపారు. ట్యాంకు లోపల కొంతవరకు శుభ్రంగా ఉన్నా, ట్యాంక్ బయట మాత్రం బల్లులు, పాచి ఉందని దాన్ని వెంటనే శుభ్రపరచాలని ఇన్‌ఛార్జిని కోరారు. అయితే గత వారం రోజులుగా ఆ మంచినీటిని తాగునీరుగా వాడటంలేదని బయట నుండి రోజు ఐదు క్యాన్‌ల వరకు మినరల్ వాటర్ క్యాన్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు అధ్యాపకులు తెలిపారు. ట్యాంక్ చుట్టుపక్కల పడిపోయిన చెట్లతో అ పరిశుభ్రంగా ఉందని తడి చెత్త మరికొన్ని రోగాలకు దారితీస్తుందని వెంటనే అక్కడున్న చెత్తను శుభ్రపరచాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.



జ్యోత్స్నను సన్మానిస్తున్న దృశ్యం

ఎంపిపి జ్యోత్స్నకు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్నను ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సన్మానించారు. ఢిల్లీలోని నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో జరిగిన ట్రైనింగ్ నీడ్ అసెస్మెంట్ శిక్షణ తరగతులలో పాల్గొని ఇబ్రహీంపట్నం వచ్చిన సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోత్స్న మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో 14 వెనుకబడిన మండలం గుర్తించినట్లు, ఆయా మండలాల్లో అభివృద్ధికి అడ్డంకులు ఏమున్నాయో తెలుసుకొని ఏ విధమైన ప్రయోజనాలు కల్పిస్తే వెనుకబడిన మండలాలు త్వరిత గతిన అభివృద్ధికి ఎలా ముందుకు వెళ్లాలో చర్చించినట్లు తెలిపారు. గ్రామాల్లోని కుటుంబాలు ఎదుర్కొనే ప్రధానమైన ఐదు సమస్యలను తీసుకొని ముందుగా వాటిని పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడి పనితీరు, విద్య వ్యవస్థ పనితీరును ఎంపీటీసీ లు మరియు సర్పంచులు తనిఖీ చేస్తూ అభివృద్ధి వైపు పరిగెత్తించేలా పరిశీలించాలని కోరారు. ఇబ్రహీంపట్నంలోని ఎంపీటీసీలు సర్పంచులు సహకరించి నట్లయితే మండలాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంపిడిఒలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండి నాగమణి, కేతనకొండ సర్పంచ్ ఎన్ ఆశాలత, ఎంపీటీసీ సువర్ణ రాజు, తుమ్మలపాలెం సర్పంచ్ బి వెంకటరమణ, గ్రామాల సర్పంచులు కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు అడపా వెంకయ్య నాయుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : లింగాలపాడు గ్రామ జనసేన కార్యకర్త వెల్లంకి సాయి కిషోర్ కిడ్నీ సమస్యతో మృతిచెందడంతో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి జనసేన అండగా ఉంటుందన్నారు.

30న గుండె, ఎముక వ్యాధుల మెగా వైద్య శిబిరం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డ్రామా సెంటర్‌లో జూన్ 30న గుండె ఎముకల వ్యాధుల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మామిడి రత్న మోహన్ రావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ ఆర్ బి ఎస్, క్రియేటిన్, హెచ్ బి ఏ ఐ సి, లిపిడ్ ప్రొఫైల్, ఎక్స్ రే, ఎముక సాంద్రత పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ క్యాంపులో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ తబీష్ సయ్యద్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ ఆర్థో స్కోపిక్, జాయింట్ రీప్లేస్మెంట్, స్పెషలిస్ట్ డ్రామా సర్జన్ డాక్టర్ మామిడి రత్నమోహన్ పాల్గొనున్నారు. ఈ పరీక్షలు చేయించుకునేవారు ఈనెల 28 లోగా ఇబ్రహీంపట్నం డ్రామా సెంటర్ నందు పేరు నమోదు చేసుకోవాలని, కొండపల్లి పట్టణ సమీప గ్రామ ప్రజలు ఈ సదా అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

వీధిలైట్లు వెలగక ఇబ్బందులు

ప్రజాశక్తి - భవానీపురం : గత నెల రోజులుగా సితార సెంటర్ నుండి చర్చి సెంటర్ మెయిన్ రోడ్‌లో వీధిలైట్లు వెలగకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాహనాల ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని డివైఎఫ్ఐ పశ్చిమ నగర్ కమిటీ కార్యదర్శి ఎమ్‌డి మస్తాన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సితార సెంటర్ నుండి గొల్లపూడి బైపాస్ రోడ్డుకు వెళ్ళ మార్గంలో వీధిలైట్లు కొన్ని వెలగటం లేదని, నగరపాలక సంస్థ విద్యుత్ శాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ అనుబంధ సంస్థ, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ లిమిటెడ్, నకిలీ వాట్సాప్ గ్రూపులతో కంపెనీ, దాని అధికారుల వలె నటిస్తూ మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమప్తతతో వ్యవహరిస్తూ, వారి బారిన పడకుండా ఉండాల్సిందిగాబ్యాంక్ సి ఓ ఓ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ పెట్టుబడిదారులందరూ స్టాక్ మార్కెట్‌లో సూచనాత్మకమైన, హామీ ఇవ్వబడిన లేదా గ్యారెంటీడ్ రాబడిని అందిస్తుందనే ఏదైనా స్కీమ్ లేదా ప్రోడక్ట్‌కు సబ్‌స్క్రయిబ్ చేయకుండా ఉండాలని కోరారు. ఈ మోసపూరిత బృందాలు అధిక రాబడిని వాగ్దానం చేయడం ద్వారా సున్నితమైన సమాచారాన్ని వినియోగదారుల నుంచి రాబట్టడంతో పాటు నిధులను తస్కరించవచ్చున్నారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ యూజర్ ఐడి, పాస్‌వర్డ్ వంటి ట్రేడింగ్ ఆధారాలను ఇవ్వవద్దని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సీడీఓ, సీఓఓ సందీప్ భరద్వాజ్ కస్టమర్లను కోరారు.

దేవస్థాన భూములు వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామములో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి చెందిన కౌలు భూములు పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం గింజుపల్లి గ్రామంలోని సర్వే నెం.లు 87-3, 73లో య.3.08, య.7.86 సెంట్లుకు ఈ నెల 26 వ గింజుపల్లి గ్రామములోని శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో, వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలోని వ్యసాయ భూమి సర్వే నెం.60 లో 19.60 సెంట్లుకు 3వ సారి ఈ నెల 28వ తేదీ భీమవరం గ్రామంలోని శ్రీ రాజగోపాల స్వామి వారి దేవాలయంలో, మండలంలోని వేదాద్రి, రావిరాల, బండిపాలెం గ్రామంలోని కౌలు భూమి '5' బిట్లు య.16.00 సెంట్లుకు, దేవస్థాన కేశఖండనశాలలో తలనీలాలు పోగుచేసుకునే లైసెన్సుకు 3వ సారి ఈ నెల 29వ తేదీ దేవస్థాన కార్యాలయంలో దేవస్థాన వంశపారం పర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరాదత్తు అధ్యక్షంలో దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో సీల్డ్ టెండరు-కం-హిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలత దేవి తెలిపారు.

నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కష్ణా యూనివర్సిటీలో గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు కృష్ణా జిల్లా కలెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం వేతనాలు అమలు చేసి ఏరియర్స్ ఇప్పించాలని సిఐటియు కృష్ణా జిల్లా కోశాధికారి, ఆల్ యూనివర్సిటీ వర్కర్స్ యూనియన్ కృష్ణా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల కమిటీ గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం కృష్ణ యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం కృష్ణా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కష్ణ యూనివర్సిటీ గౌరవ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ కు కమిటీ తరఫున వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ కష్ణా యూనివర్సిటీలో గత పది సంవత్సరాల నుంచి సుమారుగా 100 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో జీవితం గడుపుతున్నారన్నారు. విద్య అర్హతలను, అనుభవంను గుర్తించి ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్,అన్ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని,ఈ సిబ్బందికి ఇతర యూనివర్సిటీల్లో మాదిరిగా క్యాజువల్ లీవులను, నెలవారి వేతనం వచ్చేలాగా అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వీరికి అమలు చేయాలని కోరారు.కష్ణా జిల్లా కలెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం వేతనాలు అమలుపర్చి, ఏరియర్స్ ఇప్పించవలసిందిగా కష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ను కోరారు.. కష్ణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల కమిటీ ప్రధాన కార్యదర్శి జి.వీరబాబు మాట్లాడుతూ కష్ణా యూనివర్సిటీలో గత పది సంవత్సరాలుగా డిగ్రీ, పీజీ, ఇతర టెక్నికల్ అర్హతలు ఉండి పనిచేస్తున్న మాకు స్కిల్డ్, సెమి స్కిల్డ్,అన్ స్కిల్డ్ వేతనాలు గుర్తించి అమలు చేయాలని, చాలీ, చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, పనిచేస్తున్న మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె శర్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, మచిలీపట్నం కార్యదర్శి చిరువోలు. జయరావు, కష్ణయూనివర్సిటీ ఉద్యోగుల సంఘం కమిటీ నాయకులు బి ప్రసాద్, బి.శ్రీనివాసు,పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రావును కలిసిన పారిశ్రామికవేత్తలు

పారిశ్రామికాభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : పారిశ్రామిక అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం, మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు సంబంధించిన దాదాపు 24 మంది వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు సోమవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు గత 5 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దష్టికి తీసుకురాగ తక్షణమే స్పందించి ఎపిఐఐసి మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ జోనల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి ఆయా సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. అలాగే పోలీసు ఉన్నతాదికారులతో మాట్లాడి మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో పటిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. మిగిలిన సమస్యలను తప్పకుండా త్వరలోనే పరిష్కరిస్తామని పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పనలో భాగంగా పరిశ్రమలు స్థాపించే వారికి ప్రాధాన్యతనిచ్చి పారిశ్రామి కవేత్తలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో, నాణ్యతను పాటిస్తూ, సులభంగా వ్యాపారాలు చేసుకొనే పరిస్థితులు నెలకొల్పుతామని హామీ ఇచ్చారు.

నేడు వేలం పాటలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 25వ తేదీ మంగళవారం ఉదయం 9 గం నుండి ఒంటి గంట వరకు దేవస్థానం నందు వ్యాపారాల నిర్వహణ కొరకు పాటలను ఏర్పాటు ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.ప్రసాదముల తయారీకి కిరాణా సప్లయి చేయుట, ప్రసాదముల ప్యాకింగ్ కవర్లు సప్లయి, శానిటేషన్ సామాగ్రి సప్లయికి టెండర్లు, మ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్లు పోగుచేసుకోను లైసెన్సునకు, అమ్మవారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు పోగుచేసుకోను లైసెన్సునకు, శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సొంత కెమేరాతో ఫోటోలు తీసుకొను లైసెన్సునకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు పాల్గొనాలని ఆయన కోరారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈ క్యూబ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ హైదరాబాద్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వి క్యూబ్ ఫౌండేషన్ రెడ్డిపాలెంకు చెందిన పామర్తి వీర రాఘవులు మోదుగుమూడి అంకాలరావు ఫౌండేషన్ మెంబర్స్‌తో కలిసి మండలంలోని రెడ్డిపాలెం, వడ్లమన్నాడు , కొండిపాలెం, ఉలవలపూడి గ్రామా ల్లోని పాఠశాలలో ఒకటి నుంచి ఐదువ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ ఫౌండేషన్ తరుపున ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

అధికారులు గైర్హాజరైతే షోకాజ్ నోటీసులు : డిఆర్ఓ



మీకోసంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : 'మీ కోసం' కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు ముందు హెచ్చరిక, అనంతరం షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖర రావు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నగరం లోని కలెక్టరేట్ సమావేశం మంది రంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావు ,జిల్లా పరిషత్ ఇన్చార్జి సి ఈ ఓ ఆనంద్ కుమార్, కెఆర్ఆర్సి. ఎస్.డి.సి శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్ర లీల, ఎస్సి సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం-నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఇంకనూ 61 అర్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు. సంబంధిత శాఖ అధికారులు వాటన్నిటిని వచ్చే వారంలోగా పూర్తిగా పరిష్కరించాలన్నారు. అలాగే 24 గంటల్లోగా పరిష్కరించవలసిన అర్జీలు మూడు ఉన్నాయని వాటిని గడువు దాటకుండానే వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు దాటిన అర్జీలు నాలుగు ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఎవరికైనా ఇతర ప్రభుత్వ శాఖల నుండి ఏమైనా సమాచారం కావాలన్నా పథకాల అమలులో ఏమైనా సహకారం కావాలన్నా ఈ వేదిక ద్వారా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లేందుకు జిల్లా అధికారులందరూ కషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్ .వెంకట్రావ్, డి ఈ ఓ తహేరా సుల్తానా, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి పాల్గొన్నారు.

విమానాశ్రయంలో సినీ నిర్మాతల బృందానికి స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాద్ నుండి గన్నవరం విమానాశ్రయానికి సోమవారం ప్రత్యేక విమానంలో సినీ నిర్మాతల బందం వచ్చింది. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యేందుకు నిర్మాతలు చలసాని అశ్వినీ దత్, అల్లు అరవింద్, ఎర్నేని నవీన్, దగ్గుబాటి సురేష్ బాబు, టీజీ విశ్వప్రసాద్,సుప్రియ యార్లగడ్డ, వచ్చారు. ఎమ్మెల్యే రఘురామకష్ణంరాజు ఉన్నారు. గన్నవరం నుండి విజయవాడ బయల్దేరి వెళ్లారు.

రహదారి మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు : వాడుకలో ఉన్న రహదారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ శివారు కుమ్మరిపాలెం గ్రామంలో గత 50 సంవత్సరాలుగా వాడుకలో ఉన్న రహదారి బాటను గ్రామానికి చెందిన లుక్కా సీతమ్మ, వీరంకి శేషగిరిరావు, లుక్కా శంకర్రావు కావాలనే పూడ్చారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకుని బాటను యధావిధిగా కొనసాగించాలా చూడాలని కోరారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



గన్నవరం మండలం సూరంపల్లిలో మాట్లాడుతున్న సర్పంచ్



పమిడిముక్కల మండలంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషా

ప్రజాశక్తి-గన్నవరం : మండల పరిధిలోని సూరంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం అతిసార వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామ పంచాయితీ సర్పంచ్ ఈలప్రోలు శ్రీనివాసరావు,గ్రామ పంచాయితీ కార్యదర్శి కోట సురేష్ బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లకు,కార్యకర్తలకు.,హెల్త్ వెల్ఫేర్ సభ్యులకు.,గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆరోగ్య సమస్యలు - తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈలప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంట్లో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, ట్యాంకుల ద్వారా సరఫరా చేయు నీటిని వాడకానికి మాత్రమే వాడాలని, తాగడానికి ఆర్ ఓ నీటిని వాడాలని చెప్పారు. మన పరిశుభ్రత మన ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు,హెల్త్ వెల్ఫేర్ సభ్యులు.,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : డయేరియా వ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని పరిశుభ్రంగా పరిసరాలను ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని అంగన్వాడి సూపర్వైజర్ ఉషా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో నీటి నిల్వలో ఈగలు దోమలు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అంగన్వాడిలో దొరికే పోస్టుగాహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఏఎన్ఎం వెంకటలక్ష్మి అంగన్వాడి టీచర్లు వెంకటరమణ, విజయనిర్మల, విజయ కుమారి, సుభాషిని పాల్గొన్నారు.



రోగుల పరిస్థితిని తెలుసుకుంటున్న శంకర్

అతిసార బాధితులకు సిపిఐ పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డయేరియా బాధితులను సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రాకముందే డయేరియా ప్రబలిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగ్గయ్యపేటలో నీటి కాలుష్యం, వాయు కాలుష్యం కూడా తీవ్ర స్థాయిలో ఉందని పక్కనున్న నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకలున్నాయని అన్నారు. సుమారు లక్ష జనాభా నివసిస్తున్న పట్టణంలో కేవలం 50 పడకలు మాత్రమే ఉన్నాయన్నారు. తక్షణమే వైద్య శాఖాధికారులు, డయేరియా బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అదే విధంగా ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి ఆధునిక వసతులు కల్పించాలని కోరారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను స్థానిక వైద్యులను, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసినిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా పాత పైపులైన్ తొలగించి కొత్త పైపులైన్‌లు వేయాలని మున్సిపల్ అధికారుల లోపం వల్ల ఇదంతా జరిగిందని ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధతం చేస్తామని... డయేరియా బాధిత మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆ కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చియ్య, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యాల వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు... జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ... పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు... ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

సి లాంగ్వేజ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఉచితంగా సి లాంగ్వేజ్ కంప్యూటర్ కోర్సు లను అందిస్తు న్నామని నిర్వాహ కులు నందిరాజు ప్రకాష్ తెలిపారు. కోర్సును ట్రస్ట్ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు సోమ వారం ప్రారంభిం చారు. ఎస్ఆర్ చారిటబుల్ సొసైటీ వారు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న బీటెక్‌లోకి వెళ్తున్న విద్యార్థులకు సి లాంగ్వేజ్ కంప్యూటర్ కోర్సులను గుడిమెట్ల చంద్రమోహన్, కల్పన, పరిమి గిరీష్ ఆర్థిక సహాయంతో నందిగామ రైతుపేట శ్రీ కంప్యూటర్స్ ప్రొప్రైటర్ కొండపల్లి కిషోర్ ట్రస్ట్‌లో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ కోర్సు అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ రాజా హనుమంతరావు నందిరాజు, సభ్యులు మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సి లాంగ్వేజ్ కంప్యూటర్ కోర్సు ప్రారంభిస్తున్న దృశ్యం

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ


ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సచివాలయం 4వ బ్లాక్ రూమ్ నెం.208లో ఐటీ, విద్యా, ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కలిసి శు భాకాంక్షలు తెలిపారు.



మంత్రి లోకేష్‌కు బొకే అందజేస్తున్న సౌమ్య

బాల్య వివాహాలు, హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు జిల్లా శిశుసంక్షేమ శాఖ వారు బాల్య వివాహాలపై సిడిపిఒ భాగ్య రేణుక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి



సదస్సులో మాట్లాడుతున్న రాజేశ్వరరావు

ఎం.రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు, బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సూపరవైజర్ వెంకట్రావమ్మ మాట్లాడుతూ మీ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలనీ పేర్కొన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కౌన్సిలర్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ అమ్మాయి 18 సంవత్సరాలు అబ్బాయి 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలు చేసుకోవాలని సూచించారు. ఈ రోజుల్లో బాలికలపై లైంగిక అత్యాచారాలు ఎక్కువగా జరుగున్నాయి కాబట్టి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలల హక్కులు తెలుసుకోవాల్సిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ అంగన్వాడీ టీచర్లు, 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులా దళితవాడ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలాల్లోని కన్నెవీడు గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దళితవాడలో కొందరు కవర్లో వేస్ట్ సామాన్లు ప్లాస్టిక్ కవర్లు తీసుకువచ్చి ఒకే చోట వేయటంతో డంపింగ్ యార్డ్‌లా తయారైంది. దీంతో గ్రామ ప్రజలకు, దళిత వాడకు అతి దగ్గరలో ఉండటంతో వర్షాకాలంలో కుళ్లిపోయి, దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమల నివాసాలకు నిలయంగా మారింది. గతంలో గ్రామపంచాయతీ స్వీపర్‌లను తొలగించడంతో గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. సిబ్బంది ఉంటే చెత్తాచెదారాన్ని ఊరు బయటకు తరలించేవారు. మరికొందరు దూర ప్రాంతాలకు వెళ్లకుండా డబ్బాల్లో బకెట్లో చెత్త తీసుకొచ్చి అక్కడే వేస్తున్నారు. దీంతో అధికారులు ప్రజా ప్రతినిధులు



పట్టించుకోవటం లేదని పలు విమర్శలకు తావిస్తోంది.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు



బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సర్పంచ్ వేల్పుల సునీత ఆధ్వర్యంలోసోమవారం స్థానిక అరుంధతి కాదని, అంబేద్కర్ కాలనీలలో రోడ్డుకు ఇరువైపులా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. బ్లీచింగ్. చల్లించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లారిననీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపి చిన్ని ప్రమాణస్వీకారంపై విజయోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా అఖండ మెజారిటీతో విజయం సాధించి తొలిసారిగా పార్లమెంట్‌లో ప్రమాణస్వీకారం చేసిన కేశినేని శివనాథ్ చిన్నికి శుభాకాంక్షలు తెలియచేస్తూ, 49,50,51 డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, కొప్పుల గంగాధర్ రెడ్డి, కుంచం దుర్గారావు ఆధ్వర్యంలో పంజా సెంటర్‌లో కేక్ కటింగ్ చేసి, అన్నదానం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎంఎస్.బేగ్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లా, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తొలిరోజే వంద సభ్యత్వాలు పూర్తి

ప్రజాశక్తి - గంపలగూడెం : తొలిరోజే వంద సభ్యత్వాలు పూర్తి చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా డిపిఆర్‌టియు (ఉపాధ్యాయ శాఖ) అధ్యక్షుడు బూరుగు జమలయ్య తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలు పర్యటించి, సభ్యత్వాలను సేకరించారు. ఈ సందర్భంగా, సంఘ ప్రతినిధులతో క్యాంపెయిన్ నిర్వహించి 100 సభ్యత్వాలు పూర్తి చేశామన్నారు. ఇంకను ఉపాధ్యాయులు సభ్యత్వ నమోదుకు సహకరించాలని జమలయ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్థానిక ఎమ్మెల్యే రాం రాజగోపాల్ (తాతయ్య) మండలంలోని ధర్మవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్టుడెంట్స్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని విద్యార్థులు సమయానికి పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తల్లిదండ్రులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మణి హుస్సేన్, ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి.మంగతాయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయానికి నోటీసులు

ప్రజాశక్తి -విజయవాడ : విజయవాడ వన్‌టౌన్ విద్యాధరపురంలోని లేబర్ కాలనీలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే వైసిపి కార్యాలయం భవనం నిర్మాణాన్ని చేపట్టారని, దీనిని తొలగించేందుకు నోటీసులు జారీ చేసినట్లు చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం సూపరింటిండెంట్ పేరుతో ఒక ప్రకటనను విడుదల చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వైసిపి కార్యాలయం తొలగింపునకు సంబంధిత నాయకులకు నోటీసులు జారీ చేశామన్నారు. అక్రమ నిర్మాణాలను వేసిన భవన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 19వ తేదీన ఖమ్మం జిల్లా జాలిమూడి గ్రామానికి చెందిన జీడిమెట్ల శంకర్రావు మండలంలోని నెమలి గ్రామానికి వచ్చినట్లు చెప్పారు. తిరుగు ప్రయాణంలో, కుక్క అడ్డొచ్చి బైక్ పై నుండి పడినట్లు వివరించారు. తీవ్ర గాయాలైన బాధిత శంకర్రావు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ విషయమై మతిని భార్య సావిత్రి స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - నందిగామ : బొబ్బిలపాడు గ్రామంలో, అంగనవాడీలు గ్రాడ్యుయేషన్‌డే, ఘనంగా నిర్వహించారు. నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో బొబ్బిళ్ళపాడు గ్రామంలో అంగన్‌వాడీలు ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిపించారు. సిడిపిఒ భాగ్య రేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం బొబ్బిళ్ళ పాడులో నిర్వహించారు. సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. ముత్యాల మారెమ్మ దేవాలయం ఇఒ వై.సీతారామయ్య పర్యవేక్షణలో యాత్రికులు అమ్మవారికి సమర్పించిన కానుకల ద్వారా 89 రోజులకు 11,08,592 రూపాయల ఆదాయం వచ్చిందని సత్యం అమ్మవారి ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. ఈ హుండీ కానుకల లెక్కింపులో పరిటాల దుర్గా శివ సాయి హుండీ సేవా సంఘ అధ్యక్షుడు ద్రోణాల ఉమామహేశ్వరరావు, గ్రామ నాయకులు, ఆలయ సిబ్బంది మోహన్ తదితరులు పాల్గొన్నారు. సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు ఈనెల 26వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సీతారామయ్య తెలిపారు.

పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నాగార్జున స్కూల్ లో 7,8 తరగతులు చదువుతున్న దుబ్బాక దుర్గారావు కుమారులు జతిన్, దీపక్ లకు దుక్కిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుక్కిపాటి మురళీ కృష్ణ, కాళీ వర ప్రసాద్ రూ.8వేల విలువగల ఐఐటి ఫౌండేషన్‌కు ఉపయోగపడే పుస్తకాలను సోమవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పర్వతం శ్రీనివాసరావు, తేళ్ళూరి సుధాకర్, ఊటుకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

27న గురుకులాల్లో సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-గన్నవరం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 తరగతులలో ఖాళీ సీట్ల భర్తీ కి ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తునట్లు ఉమ్మడి కష్ణా ఎన్టిఆర్ జిల్లాల సమన్వయ అధికారి .బి.సుమిత్రదేవి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 26.వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఆ యా పాఠశాలలకే ధరఖాస్తు అందించాలని పేర్కొన్నారు. ధరఖాస్తు ఇచ్చిన పాఠశా లలలో ఈ నెల 27 ఉదయం 10.00 గంటలకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలియజేశారు. మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేస్తారు. ఖాళీలు ఉన్న పాఠశాలలలో మాత్రమే పరీక్ష నిర్వహిస్తామన్నారు.

6వ తరగతికి రుద్రవరం గురుకుల పాఠశాలలో ఎస్సీ -35, ఎస్టీ -1, బీసీ -2, ఓసీ -1, చల్లపల్లి గురుకుల పాఠశాలలో ఎస్సీ -2, ఎస్టీ -3, బీసీ-1, మోటూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -12, ఎస్టీ -2, ఓసీ 1, బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -34, ఎస్టీ -2, వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో ఎస్సీ -1, పామర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -9, ఎస్టీ -2, బీసీ -3, ఓసీ -1, అని నా గురుకుల పాఠశాలలో ఎస్సీ -6, బీసీ -2, ఓసీ -1, తిరువూరు గురుకుల పాఠశాలలో ఓసీ -1, ఎస్సీ -17, ఎస్టీ -3, బీసీ -1, నర్సాపురం గురుకుల పాఠశాలలో ఎస్సీ -1, ఎస్టీ -1, రంగాపురం గురుకుల పాఠశాలలో ఎస్టీ -1 కేటగిరీలలో సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. 7వ తరగతిలో రుద్రవరం గురుకుల పాఠశాలలో ఎస్సీ -12, ఎస్టీ -1, బీసీ -3, చల్లపల్లి గురుకుల పాఠశాలలో ఎస్సీ -4, ఎస్టీ -1, మోటూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -1, ఎస్టీ -3, బీసీ -1, ఓసీ 1, బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -4, బీసీ -1, పామర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -4, ఎస్టీ -3, ఓసీ -1, కష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో ఎస్టీ -2, బీసీ -1, తిరువూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -9, బీసీ -3 కేటగిరీలలో సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. 8వ తరగతిలో రుద్రవరం గురుకుల పాఠశాలలో ఎస్సీ -11, బీసీ -1, ఓసీ -1, మోటూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -1, ఎస్టీ -4, ఓసీ 1, బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -2, పామర్రు గురుకుల పాఠశాలలో బీసీ-1, ఓసీ -1, కష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో బీసీ -2, ఓసీ -1, తిరువూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -4, ఎస్టీ -1 కేటగిరీలలో సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. 9వ తరగతిలో రుద్రవరం గురుకుల పాఠశాలలో ఎస్సీ -8, చల్లపల్లి గురుకుల పాఠశాలలో ఎస్సీ-2, ఎస్టీ -2, మోటూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ-1, ఎస్టీ -5, బీసీ-1, పామర్రు గురుకుల పాఠశాలలో ఎస్సీ -2, బీసీ -1, ఓసీ-1, కష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో బీసీ -1, తిరువూరు గురుకుల పాఠశాలలో ఎస్సీ -4, ఓసీ -3, ఓసీ -1 కేటగిరీలలో సీట్లు భర్తీ చేయవలసి ఉందన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న బండి రామకృష్ణ

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీ పట్నంలోని 42వ డివిజన్ బలరామునిపేటలో సోమవారం టిడిపి కార్యకర్తలపై దాడి చేసి హత్యాయత్నం కు ప్రయత్నం చేసిన వైసిపి కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని అర్‌పేట పోలీసులను మచిలీపట్నం జనసేన్ పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ కోరారు. మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య స్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మచిలీపట్నం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కి సమాచారం అందించి వైసిపి దుండగులు పై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తామని బాధితులకు ధైర్యం చెప్పారు. జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఎపిసిఎన్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు ఎన్నిక

ప్రజాశక్తి -గుంటూరు : గుంటూరు జిల్లా కమ్యూనిటీ న్యాచురల్ ఫామింగ్ (ఎపిసిఎన్ఎఫ్) ప్రకతి వ్యవసాయ జిల్లా సిబ్బంది అధ్యక్షునిగా ఇర్ల.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా వై .నేతాజీ , ప్రధాన కార్యదర్శిగా శ్యాంబాబు, ట్రెజరర్ ఏవి పాండురంగారావు , ఉపాధ్యక్షులుగా రామకష్ణ, జి రేణుక, కే రామాంజ నేయులు, డి రజిని, శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా నిక్కి, తిరుపతిరావు, ఎం .అన్నామణి, సాగర్ బాబు, ఎం.రాహేల్ రావు, 50 మంది సభ్యులను ఎన్నుకున్నారు. సోమవారం పాత గుంటూరు లోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపీ సీఎన్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా.వరప్రసాద్ సంధాన కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు ఇర్ల.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సిబ్బందికి 16 నెలలకు పైగా అందని గౌరవ వేతనాల గురించి, ప్రభుత్వ పరంగా అందవలసిన అన్ని సౌకర్యాలను అందేటట్లు చేస్తానని సిబ్బందికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి నగరంలోని సి కె బాలుర హై స్కూల్ నందు జిల్లా స్థాయి టైక్వాండో(క్యాడెట్) బాలురు, బాలికల సెలెక్షన్స్ సోమవారం జరిగాయి. ఈ పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 30 వ తేదీన వైజాగ్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఉమ్మడి గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పడవల సుబ్బారావు తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్దులను పీ.సుబ్బారావు అభినందించారు.



ఎంపికైన జట్టు

ఇంటింటికీ తాగునీరందిస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో వైఫల్యం చెందిందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆరోపించారు. సోమవారం నాగాయలంక మండల పరిధిలోని ఖమ్మంలో ఉన్న తాగునీటి పథకాన్ని బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ టిడిపి జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ పథకం ద్వారా చుట్టుపక్కల 14 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించి ఆర్డబ్ల్యూఎస్ శాఖ డిఈ వి. సత్యనారాయణ, ఏఈ కే కిషోర్ చర్చించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పనులు సక్రమంగా జరగలేదన్నారు. కాంట్రాక్టర్ సక్రమంగా పనులు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఇంటింటికి తాగునీరు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రతి చేనుకు సాగునీరు ప్రతి ఇంటికి తాగునీరు అందించటమే ధ్యేయంగా పనిచేస్తామని బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ సోమవారం మంగళగిరి పట్నంలోని టిప్పర్ల బజార్-2 సచివాలయ పరిధిలో పర్యటించి పారిశుధ్య పనులను, వర్కర్ల అటెండెన్స్‌ను పరిశీలించారు. అనంతరం గౌతమ బుద్ధ రోడ్డు డ్రెయిన్ వద్ద ఏర్పాటు చేసిన డీసిల్టేషన్ పను లను ఆయన పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మంగళగిరిని పరిశుభ్రత వైపు నడిపే దిశగా కార్యక్రమాలు నిబద్ద తతో నిర్వహించా లన్నారు. నగరంలోని రహ దారులు, డ్రెయిన్లు, పరిశుభ్రంగా ఉండేలా చూసు కోవాలని తడి చెత్త, పొడి చెత్త గురించి ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి నగర పరి శుభ్రత పరిరక్షణలో భాగస్వామ్యులను చేయాలని కోరారు. అలానే మీ మీ సచి వాలయ పరిధిలో ఖాళీ స్థలములను గుర్తించి ఆయా యజ మానులకు నోటీసులు జారీ చేసి జంగిల్ క్లియరెన్స్ చేసుకొను విధముగా, అలానే ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చూసే విధంగా చర్యలు చేపట్టి వారికి అవగాహన కల్పించాలని కోరారు.అదేవిధంగా ఇంటి పన్ను నీటి పన్ను వసూళ్ల సక్రమంగా నిర్వహించాలని సచివాలయ సెక్రటరీలకు ఆదేశించారు. కార్య నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే పై అధికారుల దృష్టికి తీసుకు వచ్చినచో తక్షణమే పరిష్కారం కొరకు చర్యలు చేయబడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డిఈ ఈ కృష్ణా రెడ్డి, ఎం పి హెచ్ వెంకటే శ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రతి సోమవారం అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం సోమవారం నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. గత మార్చి నెలలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి నిలిపివేసిన స్పందన కార్యక్రమం మళ్లీ ప్రారంభించనున్నట్టు చెప్పారు.నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను మీ కోసం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. నగరపాలక సంస్థ వివిధ విభాగాలకు చెందిన అధికారులు అందరూ పాల్గొంటారని తెలిపారు.తద్వారా సత్వర పరిష్కార చర్యల దిశగా పని చేస్తామని ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

28న జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 30 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పిజి విద్యార్హతలు కలిగి, 18-35 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు హాజరు కావచ్చన్నారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్హతల సర్టిఫికెట్లు, బయోడేటాతో 28న ఉదయం 9.30 గంటలకు హిందూ ఫార్మసీ కాలేజిలో ఇంట ర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు 6364867800, 6364867801, 6364867802 నంబర్లలో సంప్రదించాలన్నారు.



ఎంపీలతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఎంపిలకు వెనిగండ్ల అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా కేశినేని శివనాథ్ సోమవారం పార్లమెంట్‌లో చేసిన ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించేందుకు ఆయన మిత్రుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. అలాగే మరో మిత్రుడు టోన్ న్యూస్ ఇన్‌పుట్ ఎడిటర్ సుభాకర్ కూడా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు భరత్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాథూర్‌లను కలిసి అభినందనలు తెలిపారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల : టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలు ఘంటసాల మండలం తాడేపల్లిలో సోమవారం ఘనంగా జరిగాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని బోస్ కు శుభాకాంక్షలు తెలియచేసి సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత మండలి వెంకట్రామ్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, టీడీపీ నేతలు అయినపూడి భానుప్రకాష్, బండి పరాత్పరరావు, మేకా బంగారుబాబు, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అవనిగడ్డ ప్రెస్ క్లబ్లో సోమవారం నిర్వహించారు. శ్రీనివాసరావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, ఏపీడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ సిహెచ్ రమేష్, దివి జర్నలిస్ట్ అసోసియేషన్ కోశాధికారి జీవి సాంబశివరావు, ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు అడపా సాయిబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కోట యూరిగగారిన్ పాల్గొన్నారు.



కీర్తిలాల్స్ జ్యూయలర్స్‌కి ప్రతిష్టాత్మక పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : '2024-25' సంవత్సరానికి అత్యంత ప్రాధాన్యమైన వర్క్‌ప్లేస్'లలో ఒకటిగా కీర్తిలాల్ కాళిదాస్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ సహవ్యవస్థాపకులు రాజేష్ చాందినీ ఒక ప్రకటనలలో తెలిపారు. ఇటీవల డిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చాందిని, సహా-వ్యస్థాపకులు శరద్ గుప్తాతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు జయప్రద చేతుల మీదుగా కీర్తిలాల్స్ రిటైల్ సేల్స్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ ముత్తుకుమార్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారని తెలిపారు.

'టీమ్ మార్క్సమెన్' ఎంప్లాయి సెంట్రిసిటి, సంస్థాగత ప్రయోజనాలు, ఇంట్రాప్రేనీరియల్ పర్యావరణ వ్యవస్థ, పని పట్ల నమ్రత, వైవిధ్యత సమానత్వం, వృద్ధి, రివార్డులు, సామాజిక సమన్వయం వంటి అంశాలు ప్రామాణికతగా నిర్వహించిన సమగ్ర పరిశోధన ప్రేరణతో అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు.




నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్.ఎస్.ఎం.పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులుగా నల్లూరి వెంకట జగదీష్, కార్యదర్శిగా గుర్జీత్ సింగ్ సహాని ఎన్నికయ్యారు. పటమటలోని ఎన్.ఎస్.ఎం. పబ్లిక్ స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమావేశం సోమవారం నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పూర్వ విద్యార్థుల సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెంట్ బ్రదర్ రాయప్ప రెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ జగదీష్ నల్లూరి మాట్లాడుతూ, పటమటలో ఎన్ఎస్ఎం స్కూల్ ప్రారంభమై 50ఏళ్ళు పూర్తయిన సందర్భంగా తమ సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ మూడు సంవత్సరాల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని, 2027 మార్చి 31 వరకు కొనసాగుతారని తెలిపారు. ఇటీవల పాఠశాల 50 సంవత్సరాల వేడుక సందర్భంగా ఎన్ఎస్ఎం ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఆరు కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎం పరుగు. ఎస్పిఎలి స్పోర్ట్స్ డే, కల్చరల్ ఫెస్టివల్, హిస్టారికల్‌ఎ గ్జిబిట్, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు విద్యా, సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యుల వివరాలను తెలియచేశారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్గా జయనారాయణ కురేటి, జూనియర్ వైస్ ప్రెసిడెంట్గా జయదీప్ . సీనియర్ సెక్రటరీగా ఆయేషా. జూనియర్ సెక్రటరీగా సుహృతి దుర్భా ట్రెజరర్‌గా కౌతా వెంకట సుబ్బారావుతో పాలుపలువురు సభ్యులను

తక్కువ ఖర్చుతో విదేశాల్లో వైద్య విద్య

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :



మాట్లాడుతున్న రాజేష్...

ఎంబిబిఎస్ చదువు కోవాలనే తెలుగు విద్యార్థులతో పాటు ప్రతిభా వంతులైన విద్యార్థులకు అత్యధిక ఉపకార వేతనాలు అందిస్తున్నా మని యూనివర్సిటీ ఆఫ్ కతోలిక తిమోర్ లెస్ట్ ప్రవేశాల అధికారి రాజేష్ రాజశేఖర్ తెలిపారు. బందరు రోడ్డులోని ఒక హోటల్‌లో తిమోర్ లెస్ట్ మెడికల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమ్మిట్ నుద్దేశించి యూనివర్సిటీ ఆఫ్ కతోలిక తిమోర్ లెస్ట్ ప్రవేశాల అధికారి రాజేష్ రాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో వైద్య విద్య ఖర్చుతో కూడుకున్నదని, మధ్య తరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని అన్నారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు కోట్లు ఖర్చు చేసి ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. తమ దేశంలో ఎంబిబిఎస్ విద్యను తక్కువ ఖర్చుతో చదవచ్చని ఆయన తెలిపారు. ఏడాదికి రూ.3 లక్షలు ఉపకార వేతనాలుగా అందిస్తున్నట్లు ప్రకటించారు. ఏటా ఏపీ, తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తమ విశ్వ విద్యాలయంలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించేందుకు వస్తున్నట్లు వివరించారు. సమ్మిట్‌లో అడ్మిషన్ యారో సంస్థ ఫౌండర్ కేతిబోయిన వెంకట్, ఇండోతిమోర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ తంగప్పన్, ట్రాన్స్‌కింగ్ మెడికల్ డైరెక్టర్ రమేష్, ఫ్యూచర్ కేర్ గ్రూప్స్ డైరెక్టర్ మనోజ్ మాన్యతోడి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 50వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యతో పాటు, కొండ ప్రాంతం నివాసుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు స్థానిక డివిజన్ ప్రజలను కలుపుకొని సత్యబాబు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ... 50వ డివిజన్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, గతంలో పలు సార్లు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం కావడం లేదన్నారు. డివిజన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రజలు కలుషిత నీటిని తాగుతూ పలు రకాల అనారోగ్యాలకు గురిఅవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక కొండ ప్రాంతాల ప్రజలు పలురకాల సమస్యలతో ఇబ్బందులుపడుతున్నా...అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం, సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు సైడ్ కాలువలు నిర్మించేందుకు వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో గత రెండు నెలల నుండి స్థానిక ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వివిధ సిమెంట్ రోడ్ల నిర్మాణం, వాటర్ ట్యాంక్ మరమ్మతులతో పాటు కొండ ప్రాంతంలో సైడు కాల్వల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ 50వ డివిజన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరుగుతుందని ఆయన హామీనిచ్చినట్లు సత్యబాబు తెలిపారు. వినతి పత్రాలు సమర్పించిన వారిలో సిపిఎం డివిజన్ నాయకులు రాజు, జి నాగరాజు, ఏ.శ్రీను, ఎస్‌కె సలీం, ఐద్వా డివిజన్ కార్యదర్శి వి.స్వప్న, లక్ష్మి పాల్గొన్నారు.

'చెన్నైస్ అమిర్త' ప్రచార కర్తగా శ్రీలీల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : హోటల్ మేనేజ్‌మెంట్ విద్యాబోధనలో అగ్రగామిగా ఉన్న చెన్నైస్ అమిర్త గ్రూప్ విద్యా సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ హీరోయిన్ శ్రీలీల వ్యవహరిస్తారని, సంస్థ చైర్మన్ భూమీ నాథన్ ప్రకటించారు. విజయవాడలో గ్రాండ్ విజయవాడ బై జిఆర్‌టి హోటల్‌లో సోమవారం జరిగిన ప్రెస్‌మీట్ కార్యక్రమంలో ఈ విషయాన్ని ఆయన తెలిపారు. ఈ సందర్భగా 'చెన్నైస్‌అమిర్త' గ్రూప్ చైర్మన్ భూమీ నాథన్ మాట్లాడుతూ గత పద్నాలుగు సంవత్సరాలుగా చెన్నై ప్రధాన కేంద్రంగా బెంగళూరు, హైద్రాబాద్, ఖైరతాబాద్, విజయవాడల్లో ఉన్న తమ కాలేజీలో వేలాది మంది విద్యార్థులకు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ కోర్సులను బోధిస్తున్నామన్నారు. సాంకేతిక ఆవిష్కరణలతో అత్యంత వేగంగా ప్రపంచం నింగిలోకి దూసుకెళుతున్న తరుణంలో, తాము తమ విద్యాబోధనలో అనేక మార్పులకు శ్రీకారం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే తమ విద్యార్థులకు ఈ సంత్సరం నుండి వైమానిక రంగ విద్యను కూడా ప్రవేశ పెడుతున్నామన్నారు. అందుకోసం అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విలులతో అత్యంత ఆధునిక ప్రమాణాలు కలిగిన మలేషియాకు చెందిన ప్రముఖ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మేనేజమెంట్ కళాశాలతోనూ, హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యను అందిస్తున్న సింగపూర్‌కు చెందిన బిర్మింగ్ హామ్ అకాడమీతో భాగస్వామ్య ఒప్పదం కుదుర్చుకునట్లు భూమీ నాథన్ తెలియచేశారు. ఈ ఒప్పందాల ద్వారా మా కళాశాలలో చదివే విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు అనుభవ పూర్వక అభ్యాసం పొందుతూ ప్రతి నెలా తగిన పారితోషకాన్ని పొందుతారన్నారు. మా చెన్నైస్ అమిర్త కళాశాల ప్రారంభించిన నాటి నుండి మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.



ప్రస్‌మీట్‌లో పాల్గొన్న ప్రతినిధులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాచవరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్



విద్యాధరపురం కళాశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎఎస్ఐ జయరాజు

విజయవాడ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలపట్ల అప్రమత్తంగా ఉండాలని మాచవరం ఎస్ఐ ఎ.వి.శ్రీనివాస్ అన్నారు. మాచవరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ టీం సహకారంతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచార వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వినూత్నంగా 'డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో' సెల్ఫీ కాంటెస్ట్ విద్యార్థులతో నిర్వహించారు. విద్యార్థులందరూ నేను 'డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో' అని ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ఎన్‌డిపిఎస్ చట్టం మాదకద్రవ్యాల నేరాలను చాలా తీవ్రంగా చూస్తుందని, జరిమానాలు కఠినంగా ఉంటాయని మాదకద్రవ్యాల నేరాల్లో శిక్ష, జరిమానా రెండు కూడా కఠినంగా ఉంటాయన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచార భాగంగా డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో సెల్ఫీ కాంటెస్ట్‌లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే అవగాహన కలిగి ఉండాలని, ప్రతిఒక్కరు విలువలతో ఉండాలని, కుటుంబ విలువలు, శారీరక, మానసిక ఆరోగ్యాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అడుగులు వేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని అన్నారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా భాగంగా ఈ నెల 24 నుండి 30వ తారీకు వరకు విజయవాడ, పరిసర ప్రాంతాల్లో ఈ కాంటెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కాంటెస్ట్‌లో విజేతకు రూ.5వేలు నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రమేష్, అధ్యాపకులు డాక్టర్ అశోక్, జి.విజయదీప్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్, వాలంటీర్స్ పాల్గొన్నారు. **భవానీపురం :** విజయవాడ విద్యాధరపురంలోని ప్రభుత్వ జానియర్ కళాశాల (ఉర్దూ)లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచార వారోత్సవాల్లో భాగంగా వినూత్నంగా 'డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో' సెల్ఫీ కాంటెస్ట్ విద్యార్థులతో నిర్వహిచారు. నేను "డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో" అని విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భవానీపురం పోలీస్ స్టేషన్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ టి.జయరాజు మాట్లాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ హఫీజ్ షేక్ అహ్మద్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యాధరపురంలోని ప్రభుత్వ జానియర్ కళాశాల (ఉర్దూ) అధ్యాపకులు నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎన్.దేవమణి, విద్యార్థులు పాల్గొన్నారు.